## అమ్మతో అనుబంధం పుస్తకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

2



ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం। 8। సెప్టెంబర్। 2025 । పేజీలు 4

# మెనూ సవ్యంగా అమలవుతుందా?

భిక్కనూరు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలోని జంగంపల్లి లో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా? అదేవిధంగా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠ్యప్రణాళిక ఎక్కడి వరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి పని అప్పుడే పూర్తి చేసుకొని బుక్స్ క్లియర్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విజయం దిశగా అడుగులు వేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, ముఖ్యంగా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యలో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించడం జరిగింది.విద్యార్థులకు విధిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





విద్యార్థులతో ముచ్చటించిన మంత్రులు



# పోచారం ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్07(ప్రజాజ్యోతి): పోచారం ప్రాజెక్ట్ కు నిండు కుండల నిండి ప్రవహిస్తుండడంతో ప్రకృతి ప్రేమికుల మనసుదోచుకుంటూ పర్యాటకులతో కిటకిటలాడుతోంది.ఇటీవల కురిసిన వర్షాలకు పోచారం ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంది.ఆదివారం సెలవు దినం కావడంతో ప్రాజెక్టు అందాలను తిలకిం చేందుకు జిల్లానుండే కాకుండా మెదక్,హైదరాబాద్ తో పాటు,జాతీయ రహదారిని ఆనుకొని ఉండడంతో ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులు ఆహ్లాదం కోసం కాసేపు ఆగుతుండంతో పర్యాటకులు సందడిని నెలకొంది. ప్రాజెక్టుపై నుంచి దూకుతున్న నీటిని చూసి మైమరిచి పోయారు. యువతీ యువకులు, విద్యార్థులు, పెద్దలు నీటిలో దిగి సెల్ఫీలు దిగుతూ కేరింతలు కొట్టారు.

# అమ్మతో అనుబంధం పుస్తకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సిరికొండ: సెప్టెంబర్, 7 (ప్రజా జ్యోతి). సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో ఆదివారం అమ్మ స్మృతి ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ రెడ్లపల్లి భూపతిరెడ్డి. మాజీ ఉన్నంత విద్యాశాఖ మండలి ప్రొఫెసర్ లింబాద్రి అమ్మ స్మృతిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి లింబాద్రి రచించిన అమ్మతో అనుబంధం అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చాలామంది తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులు సంపాదించాలని ఆశలో ఉంటారు కానీ వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పుదామనే ఆలోచన లేకపోవడం అమాయకత్వం. ప్రొఫెసర్ లింబాద్రి తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని తపనతో తల్లి తన మెడలో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి పిల్లలకు చదువు చదివించింది. ఇప్పుడు వాళ్ళ గ్రామానికే కాకుండా జిల్లా రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారని అన్నారు. ఆస్తి ముఖ్యం కాదు పిల్లలకు చదివిస్తే ఒక ఉన్నంత స్థాయిలో ఉండి సమాజంలో అందరికీ మేలు చేసే వారై ఉంటారని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు వి ప్రభాకర్, ప్రొఫెసర్ లింబాద్రి, డాక్టర్ సుదర్శన్, రిటైర్డ్ టీచర్ సొలోమోన్, రిటైర్డ్ ఎస్పి, రిటైర్డ్ జడ్జి, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, జిల్లా యువజన నాయకుడు ఉమ్మాజీ నరేష్, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు స్నేహితులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుడు పుట్టినరోజు కేక్ కటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే

సిరికొండ :సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి). సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కిషోర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పాల్గొని కేక్ కట్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు మంచి ఆయుష్షుని ఆరోగ్యానిఛి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు బ్రతకాలని మనస్ఫూర్వకంగా ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజీ నరేష్, మాజీ ఐసిడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆదేశంతో పూసలతాండ రోడ్డుకు మరమ్మతులు

సిరికొండ: సెప్టెంబర్, 7 (ప్రజా జ్యోతి). భారీ వర్షాలకు కొట్టుకుపోయిన గడుకోలు నుండి పూసలతాండకు వెళ్లే రహదారికి ఆదివారం మరమ్మతులు చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఆదేశాలతో ఈ పనులు చేసినట్లు తెలిపారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయడంతో తాండా ప్రజలు ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి, భాస్కర్ రెడ్డి, నవీన్ రెడ్డి, బసంత్ రెడ్డి, రమేష్ రెడ్డి, తదితరులున్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కదం ప్రకాష్ రావ్



ఎడపల్లి సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి). ఎడపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎలక్ట్రానిక్ మీడియా ,ప్రింట్ మీడియా పాత్రికేయులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమిష్టి కృషి ఐక్యతతో కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నట్లు పాత్రికేయులు తెలిపారు. ఎడపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కదం ప్రకాష్ రావు( కే6), ఉపాధ్యక్షులుగా పోశెట్టి (నవతెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా జక్కం రాజ్ కుమార్ (భారతి ఛానల్), కోశాధికారిగా జగన్మోహన్( లోకల్ ఛానల్), సలహాదారులుగా భుజంగం లింగం, (%=×% అప్నా ఛానల్),శేఖర్ గౌడ్( నమస్తే తెలంగాణ), సునీల్ (సాక్షి), రవికుమార్ (ఈనాడు), విజయ్ గౌడ్ (ఆంధ్రప్రభ), రవి నాయక్(మెట్రో ఈవినింగ్ పేపర్),కందునూరి గంగాశంకర్ (లోకం తీరు), లింబాద్రి సతీష్, (దృశ్యం), గంగాధర్ (ఎక్స్ప్రెస్,) లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని సహా పాత్రికేయులు పూలమాలలతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కదంప్రకాష్ రావు మాట్లాడుతూ పాత్రికేయులు తమ వృత్తిపరంగా సంస్థకు, ఇటు ప్రజలకు అధికారులకు సమన్వయంగా పనిచేస్తూ అధికారుల ప్రజల అభిమానాన్ని చురగొనాలన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి అందరం ఐక్యతగా పాటుపడదామని అన్నారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు, పాత్రికేయూల సమస్యల పరిష్కారానికి నిరంతరం కలిసిమెలిసి ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

## గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక అంబులెన్స్ సేవలు




రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో గణనాథుడి నిమజ్జనం, శోభాయాత్ర కార్యక్రమాల సందర్భంగా వైద్య విభాగం ప్రత్యేక అంబులెన్స్ సేవలు అందించింది. శోభాయాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైన సందర్భంలో తక్షణ వైద్య సహాయం అందించేందుకు ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది సైతం సకాలంలో విధులు నిర్వహించగా, భక్తులు అధికారులు తీసుకున్న చర్యలను అభినందించారు.



## భూమి పూజ

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 7,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామం లో పది లక్షల ఎస్డీఎఫ్ నిధులతో సఖ్యత సంఘ భవనం కు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న మండల అధ్యక్షుడు సుంకెట రవి భూమి పూజ చేయడం జరిగింది నిధులు మంజూరు చేసిన ముత్యాల సునీల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పడిగెల ప్రవీణ్,నూకల బుచ్చి మల్లయ్య,డాక్టర్ మురళి,నర్రా భూమేష్, ఎన్నెల దేవేందర్,కస్తూరి శ్రీనివాస్, తోపారాం శ్రీనివాస్,సక్కరం నారాయణ, శ్రీరాముల సుమన్, బైకాన్ మహేష్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సంతోష్ రెడ్డి నివాసానికి ఎమ్మెల్యేలు



ఆర్మూర్, సెప్టెంబర్ 7( ప్రజాజ్యోతి).ఆర్మూర్,మాజీ మంత్రివర్యులు శనిగారం సంతోష్ రెడ్డి, ని హైదరాబాద్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ఈ సందర్భంగా మాజీ మంత్రి సంతోష్ రెడ్డి,తో కాసేపు గత రాజకీయాలు వారు చేసిన అభివృద్ధి పనులపై అనుభవాలను గుర్తు చేస్తూ ముచ్చటించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సమకాలిన రాజకీయాలు చేసిన ఘనత అన్ని పార్టీలకతీతంగా ఆదర్శ నేత మంత్రి సంతోష్ రెడ్డి,అని అన్నారు.ఆయన ఇంకా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నాను అని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, సంతోష్ రెడ్డి ,సోదరుడు పాల్గొన్నారు.

### త్వరలో మారబోతున్న ఆర్మూర్ రాజకీయాలు?

ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డిని,కలవడంతో ఆర్మూర్ రాజకీయాల్లో ఏమైనా మార్పులు రాబోతున్నాయా? అనే సందిగ్ధం రాజకీయ నాయకుల్లో మెదులుతోంది గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పుడు వెళ్లి ప్రత్యేకంగా హైదరాబాదులో ఆయన స్వగృహానికి వెళ్లి కలవడంతో ఆర్మూర్ రాజకీయాలు ఏమైనా మార్పు వస్తుందా అనే !సమాలొచనలో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.

## కొండూరు వరద బాధితులకు ఎన్నారైల ఆర్థిక సహాయం



సిరికొండ: సెప్టెంబర్, 7 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం కొండూరు వరద బాధితులకు డాక్టర్ వినయ్, ప్రణయ్ వీరు అన్నదమ్ములు కలిసి 8888 రూపాయలు బాధితులకు అందించారు. అలాగే నాయుడు సతీష్, నితీష్ 51112 రూపాయలు బాధితులకు అందించారు. వీరు హైదరాబాద్, అమెరికాలో ఉంటూ మా గ్రామస్తులకు మా వంతు సహాయం చేస్తామని స్నేహితులతో కలిసి బాధితులకు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వరద బాధితులకు అందించారు.

# గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేత

బీర్కూర్ సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) శ్రీ నవ చైతన్య గణేష్ మండలి, బీర్కుర్ గణపతి మండపం వద్ద బీర్కూరు లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ వారి సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన,నృత్య పోటి, జీకే కాంపిటీషన్, డ్రాయింగ్ కాంపిటీషన్ సాంగ్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కుర్ సభ్యుల చేత బహుమతులు అందజేశారు బహుమతుల దాతగా వ్యవహరించిన లయన్స్ క్లబ్ సభ్యులకు శ్రీ నవచైతన్య గణేష్ మండలి వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సితాలే రమేష్ ,సీనియర్ సభ్యులు మేకల విటల్ , రషీద్ , జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్ శ్రీ నవ చైతన్య గణేష్ మండలి గణేష్ మండలి సభ్యులు శ్రీకాంత్, యోగి నాగరాజు, తమ్మలి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కేజీబీవీ శ్రీవాణి.. జిల్లా ఉత్తమ అధికారి ...




రాజంపేట, సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ప్రత్యేక అధికారి శ్రీవాణి జిల్లా ఉత్తమ ప్రత్యేక అధికారిగా ఎంపికయ్యారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపులో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, “ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యతను తెచ్చింది. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తాను” అని తెలిపారు.

# వైభవంగా శోభాయాత్ర

రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి). రాజంపేట మండల కేంద్రంలో గణనాథుడి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరులకు పదకొండు రోజులపాటు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివారం సాయంత్రం దేవుని చెరువులో నిమజ్జనార్థం విగ్నేశ్వరుడు బయలుదేరారు. ఈ సందర్భంగా రాజంపేట బస్టాండ్ నుండి అంబేద్కర్ కాలనీ, గాంధీ చౌరస్తా, చావిడి వెంకటేశ్వర దేవస్థానం వరకు ఊరేగింపు నిర్వహించగా, మార్గమధ్యంలో మహిళా భక్తులు కోలాటాలతో సందడి చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామంలోని పలు కాలనీలలో గణపయ్యల ఆధ్వర్యంలో ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శోభాయాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. భక్తులు భారీగా తరలి వచ్చి గణనాథుడి శోభాయాత్రను విజయవంతం చేశారు.



### భారీ బందోబస్తు:

భిక్కనూర్ సీఐ సంపత్, రాజంపేట ఎస్సై దత్తాది గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు కఠినమైన బందోబస్తు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో సిబ్బందిని అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ, వైద్యశాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల కోసం 108 అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచారు. పోలీసుల కఠినమైన భద్రతా చర్యలు, అధికారుల సమన్వయం, ప్రజల సహకారం వల్ల శోభాయాత్ర శాంతియుతంగా, అంగరంగ వైభవంగా ముగిసింది.

# చైతన్య యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి రూరల్ సెప్టెంబరు 07 ప్రజా జ్యోతి. కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో చైతన్య యువజన సంఘము 80వ వార్చికోత్సవ కార్యవర్గం ఎన్నిక జరిగింది సంవత్సరం ఒకసారి ఎన్నిక జరుగుతుంది సంఘ సబ్యులు 30 సబ్యులు ఉన్నారు అందరూ కలసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా చేశారు అధ్యక్షుడుగ లోకోటి ప్రశాంత్ ఉప అధ్యక్షుడు కాంచర్ల రాజశేఖర్ కార్యదర్శి లోకోటి ప్రశాంత్ కోశాధికారి కాంచర్ల శ్రీకాంత్ సలహాదారులు లోకోటి రాజశేఖర్ మనేటి ప్రతాప్ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు

# చిన్నారుల వినూత్న వినాయక నిమజ్జనం

## తల్లిదండ్రుల సహకారం అవసరం



రాజంపేట సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి).సాధారణంగా వినాయక నిమజ్జనం అనగానే భారీ వాహనాలు, డీజేలు, బ్యాండ్ మేళాల మోతతో కూడిన ఊరేగింపులు గుర్తుకు వస్తాయి. అయితే రాజంపేట మండల కేంద్రంలోని చిన్నారులు మాత్రం వినూత్నంగా ఆలోచించారు. తాము ప్రతిష్టించి, 11 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన గణనాథుడిని పెద్ద ఎత్తున కాకుండా సాదాసీదాగా కారులో ఎక్కించి నిమజ్జనం చేశారు. ఈ4 వినూత్న నిమజ్జనం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో చూసిన స్థానికులు చిన్నారులను అభినందిస్తూ మంచి ఆలోచన అని ప్రశంసిస్తున్నారు. పిల్లలు అలాంటి మంచి సంకల్పాలు, కొత్త ఆలోచనలు చేస్తే వాటిని తల్లిదండ్రులు ప్రోత్సహించడం ఎంతో అవసరమని పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

# అంబర్పేట్ ఎమ్మెల్యేని కలిసిన సిపిఎం కార్యదర్శి



భిక్కనూరు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి). బిక్కనూర్ మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొత్త నరసింహులు నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన అంబర్పేట్ ఎమ్మెల్యే వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనతో కొద్దిసేపు జిల్లా రాజకీయ పరిస్థితులను గురించి, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగిందని, మరియు స్థానిక ఎన్నికల గురించి చర్చించడం జరిగిందని తెలిపారు.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం: రామగిరి శర్మ



భిక్కనూరు సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి) . భిక్కనూరు మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ సిద్ధ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఈరోజు ఉదయం 11:30 నిమిషాలకు బంధనం వేసి ఆలయాన్ని మూసివేస్తున్నట్లుగా, ఆలయ ప్రధానార్చకుడు కోడగండ్ల రామగిరి శర్మ తెలిపారు.సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆలయ సంప్రోక్షణ చేసి భక్తుల సౌకర్యార్థం దైవదర్శనం ఉంటుందని తెలియజేశారు.

# రేషన్ డీలర్ కుటుంబానికి చేయూత



రామారెడ్డి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన, రేషన్ డీలర్ పడిగెల దత్తు ఇటీవల కాలంలో గుండెపోటుతో పరమపదించారు. కనుక వారి కుటుంబానికి, కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ తరపున మృతుడి భార్య లక్ష్మి కి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు, కోశాధికారి అన్నం ప్రభాకర్,జిల్లా కార్యవర్గ సభ్యులు బి.శ్రీనివాస్, నయీం,రామారెడ్డి మండల అధ్యక్షులు ల్యాగల నాగరాజు ,కార్యదర్శి గోపాల్ రెడ్డి, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు శ్రీను,వెంకట్ రెడ్డి, శంక

# స్వదేశాగమనం

## మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి



రామారెడ్డి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల మాజీ జడ్పిటిసి, కామారెడ్డి మాజీ కాంగ్రెస్ జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని నేడు స్వదేశానికి విచ్చేస్తున్న సందర్భంగా వారి దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శు భాకాంక్షలు తెలుపుతున్నారు.

# నేడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్07(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించన్నుట్లు ఎంపీడీఓ ప్రభాకర్ చారీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ,జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాలు,ఓటర్ లిస్ట్ ముసాయిదా జాబితా పై ఈ సమావేశం నిర్వహిస్తున్నామని,కావున నాగిరెడ్డిపేట్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఈ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

రామారెడ్డి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి). రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామంలో ఆదివారం గణేష్ శోభయాత్రను విజయవంతంగా శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో యువజన సంఘాలు, కుల సంఘాలు, ప్రజలు తదితరులు ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రను విజయవంతం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన ఆయా రకాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.



# నిజమైన సైనికులు.. పోలీసులు



బిక్కనూరు సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి). భిక్కనూరు మండలంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలు ప్రశాంతంగా సురక్షితంగా జరిగాయి అంటే, దీని వెనకాల ఉన్న పోలీసుల కృషి వెలకట్టలేనిది, మన సంతోషం కోసం నిద్దురను మరచి కుటుంబాలను సైతం పక్కన పెట్టి ప్రజల ఆనందంతో పాటు వారి కష్టాన్ని కనిపించకుండా, నిస్వార్థమైన సేవలను అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ" శభాష్ పోలీసులు అనే విధంగా భిక్కనూరు పోలీసుల సేవలు అభినందనీయం" అని మండల ప్రజలు ప్రజలు కొనియాడారు.

# టీజీపీఏ ఉమ్మడి జిల్లాల మీడియా ప్రతినిధిగా కాదేపురం గంగన్న



బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి). తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మీడియా ప్రతినిధిగా బీర్కూర్ మండలంలోని బరంగ్ ఏడ్గి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాదేపురం గంగన్నను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీజీపీఏ కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాదేపురం గంగన్న మాట్లాడుతూ జిల్లా కమిటీ ఎన్నికలో భాగంగా తనపై నమ్మకం ఉంచి తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకోవడం చాలా సంతోషమని, ఉమ్మడి జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలల్లో గల సమస్యలను అదేవిదంగా విద్యార్థుల చదువు పట్ల కృషి చేస్తానని అన్నారు. తనను ఉమ్మడి జిల్లా మీడియా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రతీ గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలను తెలిపారు.

# బస్టాండ్ ఆవరణలో పందుల స్వైర్యా విహారం



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 7బీబీపేట మండల కేంద్రంలో బస్టాండ్ వెనుక భాగంలో రోడ్డుపై కుళ్ళిపోయిన చెత్తాచెదారం ఏర్పడి పందులు స్థిర విహారం చేస్తున్నాయి. రోడ్డు వెంబడి వెళుతున్న కాలనీవాసులు చెడువాసన వస్తుందని ఇట్టి వాసనకు కుళ్ళిపోయిన పదార్థాలకు దోమలు తయారై అనారోగ్యానికి గురి అవుతారని గ్రామపంచాయతీ అధికారులతో ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులు చొరవ తీసుకోవడం లేదని గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఇట్టి చెత్తను తొలగించి శుభ్రంగా చేయాలని కాలనీవాసులు కోరుచున్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి బీర్కూర్ సెప్టెంబర్ 7. ఆదివారం రోజున బీర్కూర్ మండలంలో ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదానము కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీర్కూరు మసీదు ఇమామ్ మాట్లాడుతూ ప్రవక్త వారి జీవితంలో బోధించబడిన మంచి పాటలను అందరూ తమ జీవితంలో అమలుపర్చుకోవాలని అన్నారు. ధనవతులు పేదవాలకు సహాయ పాడాలి అని ప్రవర్త వారి మంచి మాటలను అయన తెల్పియారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ ఉప్పు సర్పంచ్ మానన్, మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఖాజా ఖాన్, ఉపాధ్యక్షులు ముల్లా హైమద్, ఇతర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.